పెన్ పవర్
తెలంగాణ రౌండప్
ఆదివారం 13 ఏప్రిల్ 2025 పేజీలు 8

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..



- ఛత్రపతి శివాజీ సేనా ఆధ్వర్యంలో అంజనీ పుత్రునికి ప్రత్యేక పూజలు..
- సూరారం కాలనీ నిర్వహణ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమం..
- ముఖ్య అతిథిగా హాజరైన వారాల వినోద్ కుమార్ ఆంజనేయ స్వామికి పూజలు..
- అనంతరం ఛత్రపతి శివాజీ సేనా కమిటీతో కలిసి భక్తులకు అన్న పసాదం పంపిణీ..


-2 లో

# జగిత్యాలలో భారీ అగ్ని ప్రమాదం

- మెట్‌పల్లి మండలం కొండ్రికర్లలోని రైస్ మిల్లులో ప్రమాదం
- మహాలక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో ప్రమాదవశాత్తు మంటలు
- రూ.2 కోట్ల విలువైన ఆస్తి దగ్ధం

-2 లో

**హైదరాబాద్ పెన్ పవర్:**జగిత్యాల జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సుమారు రూ. 2 కోట్ల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. మెట్‌పల్లి మండలం కొండ్రికర్ల గ్రామ శివారులోని మహాలక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో శనివారం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి.ఈ ప్రమాదంలో సుమారు 5 వేల క్వింటాళ్ల వరి ధాన్యం, 85 వేల గోనె సంచులు కాలి బూడిదైనట్లు మిల్లు యజమాని గంగారెడ్డి తెలిపారు. ఈ ప్రమాదం కారణంగా దాదాపు రూ. 2 కోట్ల విలువైన ఆస్తి నష్టపోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.






## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు
# పోలీసుల అనుమతి

- ఈ నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- తొలుత అనుమతి నిరాకరించిన పోలీసులు
- అనుమతి ఇస్తూ తాజాగా కాజీపేట రూరల్ ఏసీపీ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రజతోత్సవ సభకు పోలీసుల అనుమతి లభించింది. వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న సభ నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. తొలుత పోలీసులు ఈ సభకు అనుమతి నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ నేతలు కోర్టును

## కేటీఆర్ వ్యాఖ్యలతో ఆ భూములు
# హెచ్‌సీయూవి కాదని తేలిపోయింది



- ఐసీఐసీఐ బ్యాంకు రుణం ఇచ్చినట్లు కేటీఆర్ చెప్పడంలో వాస్తవం లేదన్న ఎంపీ
- టీజీఐఐసీ ఫేస్ వాల్యూ చూసి 27 కంపెనీలు బాండ్లు కొనుగోలు చేశాయన్న ఎంపీ
- వాటి ద్వారా వచ్చిన డబ్బులే ఐసీఐసీఐ బ్యాంకు ద్వారా టీజీఐఐసీ ఖాతాలో పడ్డాయని వెల్లడి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీఐసీఐ బ్యాంకు రుణంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలతో కంచ గచ్చిబౌలి భూములు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానివో లేదా అటవీ శాఖకు చెందినవో కావని స్పష్టమైందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

ఈ భూములపై ఐసీఐసీఐ బ్యాంకు రుణం ఇచ్చినట్లు కేటీఆర్ చెప్పడంలో వాస్తవం లేదని పేర్కొన్నారు. టీజీఐఐసీ ఫేస్ వాల్యూ చూసి 27 కంపెనీలు బాండ్లు కొనుగోలు చేశాయని తెలిపారు. ఆ విధంగా వచ్చిన నిధులే ఐసీఐసీఐ బ్యాంకు ద్వారా టీజీఐఐసీ ఖాతాలో జమ అయ్యాయని వెల్లడించారు. కేటీఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. పేద ప్రజలు సన్న బియ్యం అన్నం తింటుంటే బీఆర్ఎస్ నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని చామల మండిపడ్డారు.

## కేటీఆర్ కు డీకే
# అరుణ సవాల్

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో వేడి పుట్టిస్తోంది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓ బీజేపీ ఎంపీకి కూడా ఈ వ్యవహారంతో సంబంధం ఉందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ పై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురా లు, ఎంపీ డీకే అరుణ విమర్శలు గుప్పించారు.

-4 లో

- కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో ఓ బీజేపీ ఎంపీకి సంబంధం ఉందన్న కేటీఆర్
- దమ్ముంటే ఆ ఎంపీ పేరు చెప్పాలని కేటీఆర్ కు డీకే అరుణ సవాల్
- రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ ఒకటేనని విమర్శ



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..



ఛత్రపతి శివాజీ సేన కమిటీ సభ్యులతో వారాల వినోద్ కుమార్..

హనుమాన్ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వారాల వినోద్ కుమార్..



- ఛత్రపతి శివాజీ సేనా ఆధ్వర్యంలో అంజనీ పుత్రునికి ప్రత్యేక పూజలు..
- సూరారం కాలనీ నిర్వహణ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమం..
- ముఖ్య అతిథిగా హాజరైన వారాల వినోద్ కుమార్ ఆంజనేయ స్వామికి పూజలు..
- అనంతరం ఛత్రపతి శివాజీ సేనా కమిటీతో కలిసి భక్తులకు అన్న పసాదం పంపిణీ..

కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఏప్రిల్ 12: అంజనీ సుతుడు, పవన పుత్రుడైన శ్రీ ఆంజనేయస్వామి జయంతి వేడుకలను 130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ నిర్వహణ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు.. ఛత్రపతి శివాజీ సేనా ఆధ్వర్యంలో సూరారం కాలనీలోని నిర్వహణ గ్రౌండ్‌లో భారీ హనుమాన్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత వారాల వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఛత్రపతి శివాజీ సేన కమిటీ అధ్యక్షుడు యు.సాయితో కలిసి, వారాల వినోద్ కుమార్ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం కమిటి సభ్యుల ఆధ్వర్యంలో వినోద్ కుమార్‌ను శాలువాలతో సత్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజనీ సుతుడు అందరినీ చల్లగా చూడాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు.. ఆంజనేయస్వామి జయంతి వేడుకలు వైభవంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ సేనా కమిటీ సభ్యులను వారాల వినోద్ కుమార్ అభినంధించారు.. స్వామివారి కృప వారికి కలుగాలని కోరారు.. అనంతరం స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని వారాల వినోద్ కుమార్ ప్రారంభించి, భక్తులకు అన్న పసాదాన్ని పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ సేనా ప్రెసిడెంట్ యు.సాయి, చంటి,సూరజ్, పవన్, లడ్డు, సాయి, భరత్, ప్రవీణ్ పాల్గొన్నారు.



భక్తులకు స్వామివారి అన్న ప్రసాదం పంపిణీలో వారాల వినోద్ కుమార్..





# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పోలీసుల అనుమతి

- మొదటి పేజి తరువాయి

ఆశ్రయించారు. కోర్టులో విచారణ కొనసాగుతుండగానే పోలీసులు అనుమతి ఇవ్వడంతో, హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను బీఆర్ఎస్ నేతలు ఉపసంహరించుకోనున్నారు. వరంగల్ కమిషనరేట్ సీపీ ఆదేశాల మేరకు కాజీపేట రూరల్ ఏసీపీ, బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ సీనియర్ నేతలు పెద్ది మదుసూధన్ రెడ్డి, వినయ్ భాస్కర్ అనుమతి పత్రాలను అందుకున్నారు.

**రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో తరలి రావాలి**

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయాల కారణంగా బీఆర్ఎస్ ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ కోసం, ప్రజల కోసం కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపారని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని, రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాను అందించడంతో పాటు పుష్కలంగా నీటిని ఇచ్చి తెలంగాణను పచ్చగా మార్చారని ఆయన తెలిపారు.

## మాకు ఆస్తుల్లేవ్.. డీవోపీటీకి తెలిపిన ఐఏఎస్, ఐపీఎస్‌లు..

# ఇప్పటికీ వివరాలు వెల్లడించని ఆరుగురు

- ఆస్తులు వెల్లడించి వారిలో..
- స్మితా సబర్వాల్, యోగితా రాణా, జయేష్ రంజన్, సంజయ్ జాజు, స్టీఫెన్ రవీంద్ర, క్రిస్టినా జడ్ చోంగ్తూ
- ఇప్పటికీ వివరాలు వెల్లడించని ఆరుగురు
- జనవరి-2025తో ముగిసిన డీవోపీటీ గడువు
- సీఎస్ శాంతికుమారికి జూబ్లీహిల్స్ లో ఇల్లు
- రాష్ట్రంలోని 174 మంది ఐఏఎస్ లు, 128 మంది ఐపీఎస్ లు




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలోని పలువురు అధికారులు తమకు ఆస్తులు లేవని డీవోపీటీ (డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్)కు అఫిడవిట్లు సమర్పించారు. ఇలా ఆస్తుల్లేవని చెప్పిన అధికారుల్లో స్మితా సబర్వాల్, యోగితారాణా, జయేశ్ రంజన్, క్రిస్టినా జడ్ చోంగ్తూ, సంజయ్ జాజూ, స్టీఫెన్ రవీంద్ర ఉన్నారు. తెలంగాణ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తనకు హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ ప్రశాసన్ నగర్ లో ఒక ఇల్లు ఉందని తెలిపారు. 126 ప్లాట్ నంబరులో 501.87 ఆ ప్లాట్ విలువ ప్రస్తుతం 75 లక్షలని డీవోపీటీకి తెలిపారు. తన భర్త భాస్కర్ సంజయ్ పేరిట రాజేంద్రనగర్ పీరం చెరువు సర్వేనంబరు 167 వద్ద 1244 గజాల స్థలం ఉందని చూపించారు. దానిని తన తండ్రి ఆయనకు బహుమతిగా ఇచ్చినట్టు పేర్కొన్నారు.

**వివరాలు ఇవ్వని ఆరుగురు**

తమపై ఉన్న కేసులు, ఆస్తుల వివరాలు ఇవ్వాలన్న డీవోపీటీ ఆదేశాలకు ఆరుగురు ఆఫీసర్లు స్పందిచలేదు. వారిలో ఐఏఎస్ అధికారులు చిట్టెం లక్ష్మి, ఫైజాన్ అహ్మద్, అశ్విన్ తానాజీ తో పాటు ఐపీఎస్ అధికారులుఎం శ్రీనివాసులు, డి ఉదయ్ కుమార్ రెడ్డి, రుత్విక్ సాయి కొట్టె ఉన్నారు.

**వారసత్వంగా వచ్చిన ఆస్తులున్నయ్**

సీవీ ఆనంద్, అవినాష్ మహంతి కూడా వారసత్వపు ఆస్తులున్నాయని రికార్డుల్లో సూచించారు. ఐపీఎస్ అధికారి డీజీపీ జితేందర్ తనకు తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా ఆస్తులు వచ్చాయని తెలిపారు. చాలా మంది ఐపీఎస్ అధికారుల ఆస్తులు తల్లిదండ్రుల లేదా వారసత్వంగా వచ్చిన ఆస్తులున్నాయని డీవోపీటీకి వెల్లడించారు. హెచ్ఎండీఏ కమిషనర్ మీజూరి దాన కిషోర్ తన వారసత్వ ఆస్తులను ప్రస్తావించారు. నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట మండలం కుద్రి గ్రామంలో 10 ఎకరాల వ్యవసాయ క్షేత్రం, సింగిల్ ఫ్లోర్ ఇల్లు వచ్చాయని తెలిపారు. వీటితో పాటు తన భార్య పేరిట ఉన్న పలు ఆస్తులను ప్రస్తవించారు.

## జపాన్?లో వారానికి నాలుగు రోజులే పనిదినాలు..ఎందుకో తెలుసా?




**హైదరాబాద్ పెన్ పవర్:**జపాన్ ఇప్పుడు తీవ్రమైన సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఆ దేశంలో జనాభా సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. సంతానోత్పత్తి రేటు రికార్డు స్థాయిలో పడిపోయింది. ఈ సమస్యను అధిగమించేందుకు జపాన ప్రభుత్వం నానా తంటాలు పడుతోంది. తగ్గుతున్న జననాల రేటు, పెరుగుతున్న వృద్ధుల సమస్యను పరిష్కరించేందుకు ఆ దేశ ప్రజలకు రాయితీలు, హామీలు ఇస్తోంది. ఏకంగా చట్టసభల్లో కీలక నిర్ణయాలు చేస్తోంది. జపాన్?లో జనాభా సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. గతేడాదితో పోలిస్తే 5.7 శాతం జననాలు రేటు తగ్గింది. సగటు జాతీయ సంతానోత్పత్తి రేటు ఒక స్త్రీకి 1.2గా ఉంది..స్థిరమైన జనాభా ఉండాలంటే.. ఈ రేటు 2.1కంటే ఎక్కువగా ఉండాలి. ఇక టోక్యో ఈ గణాంకాలను మరింత స్పష్టంగా చెపుతున్నాయి. రాజధాని టోక్యోలో ప్రతి మహిళకు కేవలం 0.99 సంతానోత్పత్తి రేటు నమోదైంది. మరోవైపు వృద్ధుల నిష్పత్తి క్రమంగా పెరుగుతూ ఉంది. దీంతో జపాన్ తన శ్రామిక శక్తిని ,సామాజిక మౌలిక సదుపాయాలను నిలబెట్టుకోవడంలో పెరుగుతున్న ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో టోక్యో మెట్రోపాలిటన్ ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. తీవ్రతరం అవుతున్న జనాభా సంక్షోభంతో టోక్యో మెట్రోపాలిటన్ ప్రభుత్వం తన ఉద్యోగులకు నాలుగు రోజుల పనిదినాన్ని అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది పని, వ్యక్తిగత జీవితం బ్యాలెన్స్ చేసేందుకు, జపాన్ లో తగ్గుతున్న జననాల రేటును పెంచేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యోగాలు చేసే పేరెంట్స్ మద్దతుగా ఈ ఫ్యాసిలిటీ కల్పించారు. దీంతో పాటు పిల్లల సంరక్షణ పాక్షిక సెలవు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద ఉద్యోగం చేస్తున్న పేరెంట్స్ రోజువారీ పనిగంటల్లో రెండు గంటలు మినహాయింపు ఉంటుంది. ఇది పిల్లల ఆలనాపాలన చూసేందుకు వినియోగించాలి. జపాన్ అధికారిక గణాంకాల ప్రకారం..దేశంలో జనవరి నుంచి జూన్ 2024 మధ్య కేవలం 3లక్షల 50వేల 074 జననాలు మాత్రమే నమోదయ్యాయి. ఇది 2023లో ఇదే కాలంతో పోలిస్తే 5.7% తగ్గుదలను సూచిస్తుంది.

## లేడీస్ జోలికెళ్తే దబిడి దిబిడే.. ఆర్టీసీ బస్సులో తాగుబోతును పొట్టు పొట్టు కొట్టిన యువతులు




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆర్టీసీ బస్సులో తాగుబోతు వీరంగం సృష్టించడం కలకలం రేపింది. తాగి బస్సు ఎక్కడమే కాకుండా అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తించాడు. యువతులతో గొడవకు దిగాడు. ఎదురు తిరగటంతో అమ్మాయిలు అని కూడా చూడకుండా తన్నటం మొదలుపెట్టాడు. చివరికి యువతులు దేహశుద్ధి చేసి పంపారు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో ఓ తాగుబోతు యువతులపై అసభ్యంగా ప్రవర్తించి తీవ్ర ఉద్రిక్తతకు కారణమయ్యాడు. వేములవాడ నుండి సిద్దిపేటకు వెళ్లుతున్న ఆర్టీసీ బస్సు, సిరిసిల్ల కలెక్టరేట్ వద్ద ఆగినప్పుడు మద్యం సేవించిన ఓ ప్రయాణికుడు బస్సులో ఎక్కాడు. తంగళ్లపల్లి మండలం సారంపల్లి మీదుగా బస్సు నడుస్తున్న సమయంలో, యువతులతో అసభ్యంగా ప్రవర్తించడం ప్రారంభించాడు. యువతులు ఆ తాగుబోతును గమనించి ప్రశ్నించడంతో, సదరు తాగుబోతు వారిపై దాడికి దిగాడు. దీంతో అతడిని అక్కడికక్కడే బస్ లోనే యువతులు దేహశుద్ధి చేశారు. వెంటనే స్పందించిన బస్ డ్రైవర్, సదరు వ్యక్తిని బస్సు నుండి బలవంతంగా నేరేళ్ళ గ్రామంలో దింపివేశాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఒక ప్రయాణికుడు చిత్రీకరించడంతో, ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# విజయశాంతికి బెదిరింపు కాల్స్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎ తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. సుదీర్ఘకాలం తరువాత ప్రజాప్రతినిధి అయ్యానని ఆమె హ్యాపీగా ఉన్న సమయంలో వారికి బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. అది కూడా ఇటీవల ఆమె అధికార పార్టీ నుంచి ఎమ్మెల్సీ అయ్యారు. ఈ క్రమంలో విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చంద్ర కిరణ్ రెడ్డి అనే వ్యక్తి నాలుగేళ్ల కిందట తమను సంప్రదించాడని, సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేట్ అని పరిచయం చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతికి సంబంధించిన సోషల్ మీడియా అకౌంట్లు హ్యాండిల్ చేయడానికి అవకాశం ఇవ్వాలని కోరాడు. ఈ క్రమంలో కంటెంట్ క్రియేటర్ చంద్ర కిరణ్ రెడ్డి తమతో కలిసి పనిచేస్తూ సొంతంగా వ్యాపారాలు చేసుకున్నాడు. తమ పేరును వాడుకొని బిజినెస్ చేస్తున్నాడు అని గుర్తించి అతడి సేవలు ముగించాను. బిజెపిలో ఉన్న సమయంలో అతడు మమ్మల్ని కలిశాడు. అతడికి అవకాశం ఇచ్చినందుకు సొంతంగా ఎదిగేందుకు ప్రయత్నాలు చేశాడు. నా పేరు చెప్పుకొని ఎంతో లబ్ధి పొందాడు. ఆ తర్వాత మేము బిజెపి నుంచి బయటకు వచ్చాము. తాము ఇంకా బకాయి ఉన్నామని, పెండింగ్లో ఉన్నవి చెల్లించాలని ఆ సమయంలో చంద్ర కిరణ్ రెడ్డి నుంచి మెసేజ్ వచ్చింది.మావద్ద ఏ బకాయిలు లేవని క్లియర్ గా చెప్పాం. పెండింగ్ బకాయిలు తీర్చకుంటే శత్రువులు అవుతారు, మిమ్మల్ని బజారుకీడుస్తా. మీ సంగతి చూస్తా అని ఏప్రిల్ ఆరో తేదీన బెదిరింపు మెసేజ్ పంపాడు. ఏదో పొరపాటున చేశాడనుకుంటే, అతని ఉద్దేశం అది కాదని మెసేజ్లను చూస్తే అర్థమవుతుంది. మా మీద బెదిరింపులకు పాల్పడుతున్న అతడి పై చర్యలు తీసుకోవాలి' అని విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ బంజారా హిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు

## కేటీఆర్ కు డీకే అరుణ సవాల్

- మొదటి పేజి తరువాయి

విజయవాడలో డీకే అరుణ మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్ కు దమ్ముంటే ఆ బీజేపీ ఎంపీ పేరు చెప్పాలని సవాల్ విసిరారు. ఆ ఎంపీ ఎవరో చెప్పకుండా... ఓ ఎంపీ అంటూ గాలి మాటలు మాట్లాడితే సరిపోదని అన్నారు. దక్షిణాదిపై బీజేపీ ఫోకస్ పెట్టిందని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో ఎనిమిది మంది ఎంపీలు గెలిచామని చెప్పారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ఉందని అన్నారు. ఏపీలో మళ్లీ ఎన్డీయే అధికారంలోకి వస్తుందని... తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగా అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ ఒకటేనని... అందుకే తమిళనాడు సీఎం స్టాలిన్ చెన్నైలో నిర్వహించిన సమావేశానికి వెళ్లారని చెప్పారు. తమిళనాడులో స్టాలిన్, ఆయన కొడుకు ఉదయనిధి మాత్రమే అధికారంలో ఉండాలని అనుకుంటున్నారని విమర్శించారు.

# గొప్ప పర్యావరణ వేత్తను కోల్పోయాం : రేవంత్

**హైదరాబాద్ పెన్ పవర్:**



పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య మృతిపట్ల ఏపీ, తెలంగాణ సీఎంలు, మంత్రులు, ఇతర నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. పలు రంగాల ప్రముఖులు వనజీవి రామయ్య లేనిలోటు పూడ్చలేనిది అంటున్నారు. పర్యావరణం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటున్నారు.పద్మశ్రీ వనజీవి రామయ్య మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మొక్కలు నాటి వనజీవినే%ా% తన ఇంటిపేరుగా మార్చుకున్న గొప్ప పర్యావరణ హితుడు రామయ్య అని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి వార్త తెలిసి ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర విచారానికి లోనయ్యారు. ఒక వ్యక్తిగా ఉండి... పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన రామయ్య కృషి స్ఫూర్తిదాయకం అన్నారు. నేటి తరానికి రామయ్య ఆదర్శప్రాయుడు. ఆయన మరణం పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి తీరని లోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వనజీవి రామయ్య ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.

పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికారు..

వనజీవి రామయ్య మరణం పచ్చదనానికి తీరని లోటు అని, తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణవేత్తను కోల్పోయిందని వనజీవి మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. వృక్షో రక్షతి రక్షితః " అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నతమైనదన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు.ప్రపంచ పర్యావరణ కోసం సాగిన మానవ కృషిలో వనజీవి గా వారు చేసిన త్యాగం అసమాన్యమైనదని అన్నారు. అడవులు, పచ్చదనం అభివృద్ధి దిశగా నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేసిన.. తెలంగాణ కు హరిత హారం... ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దర్పల్లి రామయ్య అందించిన సహకారం గొప్పదని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తు తరాలకు మనం అందించే సంపద హరిత సంపదే కావాలని, భౌతిక ఆస్తులు కావనీ కేసీఆర్ పునరుద్ఘాటించారు.పచ్చని అడవులను ధ్వంసం చేస్తూ, వన్యప్రాణులకు నిలువనీడ లేకుండా ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న పర్యావరణ వ్యతిరేక ధోరణులను నిలువరించడానికి, వర్తమాన పరిస్థితుల్లో వేలాది వనజీవి రామయ్యల అవసరం ఉన్నదని కేసీఆర్ స్పష్టం చేశారు. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. రామయ్య కుటుంబ సభ్యులకు, అభిమానులకు పర్యావరణ పరిరక్షకులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు

# అన్నాడీఎంకేతో కలిసి బీజేపీ పోటీ

**హైదరాబాద్ పెన్ పవర్:**



తమిళనాడు రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉండగానే పూర్తి స్థాయి ఎన్నికల వాతావరణ ఆ రాష్ట్రంలో ఏర్పడింది. అన్నాడీఎంకే మళ్లీ ఎన్డీఏలో చేరింది. గత ఎన్నికల్లో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి పోటీ చేశాయి. తర్వాత బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న అన్నామలై దూకుడుగా వెళ్లడంతో అన్నాడీఎంకే దూరం అయింది. ఇప్పుడు మళ్లీ అన్నామలైను తప్పించి అన్నాడీఎంకేను ఎన్డీఏలోకి బీజేపీ ఆహ్వానించింది. . పళనిస్వామితో చర్చల అనంతరం అమిత్ షా పొత్తు విషయాన్ని ప్రకటించారు. తమ కూటమి సీఎం అభ్యర్థిగా పళని స్వామి ఉంటారని తెలిపారు. పొత్తులకు ఎలాంటి షరతులు లేవన్నారు. ఈ పొత్తుకు ముందు తెలంగాణ బీజేపీ అధ్యక్షునిగా నైనార్ నాగేంద్ర అనే నేతను ఎంపిక చేసినట్లుగా అమిత్ షా ట్వీట్ చేశారు. నైనార్ నాగేంద్రన్ ఒక్కరే నామినేషన్ వేశారని ఆయననే తమిళనాడు అధ్యక్షుడిగా నియమించబోతున్నట్లుగా చెప్పారు. ఈ నైనార్ నాగేంద్రన్ అన్నాడీఎంకే పార్టీకి చెందిన సీనియర్ నేత. జయలలిత అన్నాడీఎంకేలో ఉన్నప్పుడు ఆమెకు నమ్మకస్తురాలిగా కీలక నేతగా ఉన్నారు. తిరునల్వేలిలో బలమైన నేతగా ఎదిగారు. 2001-2006 మధ్య జయలలిత, ఓ. పన్నీర్ సెల్వం నేతృత్వంలోని ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేశారు. జయలలిత మరణం తర్వాత బీజేపీలో చేరారు. వెంటనే బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా తిరునెల్వేలి నుండి అన్నాడీఎంకే మద్దతుతో గెలిచారు. ప్రస్తుతం బీజేపీ శాసనసభ్యుల నాయకుడిగా ఉన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులు ఉండాలంటే అన్నామలై బీజేపీ అధ్యక్షుడిగా ఉంటే సాధ్యం కాదని అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామి స్పష్టం చేయడంతో హడావుడికి ఆయనను తప్పించింది బీజేపీ హైకమాండ్. అన్నాడీఎంకే, విజయ్ టీవీకే పార్టీల మధ్య పొత్తును పొలిటికల్ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిషోర్ ప్రతిపాదించినట్లుగా ప్రచారం జరిగింది. అయితే పళనిస్వామికి సీఎం పోస్టు ఇవ్వాలన్న ప్రతిపాదన రావడంతో విజయ్ ఆసక్తి చూపలేదు. అదే సమయంలో బీజేపీ మళ్లీ అన్నాడీఎంకేను తమ కూటమిలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నించింది. అన్నామలై మాత్రమే అడ్డమని పళని స్వామి చెప్పడంతో ఆ మేరకు ఆయనను తప్పించి మాజీ అన్నాడీఎంకే నేతకు చాన్సిచ్చి.. పొత్తులు ప్రకటించారు. దీంతో వచ్చే ఎన్నికల్లో తమిళనాడులో మూడు కూటముల పోరాటం ఖాయంగా కనిపిస్తోంది.

# హనుమాన్ పూజలో కేటీఆర్ బీజేపీ నేతల కామెంట్స్

**హైదరాబాద్ పెన్ పవర్:**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హనుమాన్ భక్తులకు భిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనే.. స్వయంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమంలో ఇటు భక్తితో పాటు అటు రాజకీయ కారణాలు ఉన్నాయనే చర్చ సాగుతుందివ్యక్తిగత నమ్మకాలు వేరు.. ప్రజా సమూహంలో.. అందులోనూ, రాజకీయాల్లో ఉన్నప్పుడు ప్రజల విశ్వాసాలను గుర్తించడం వేరు. దేవుడిని నమ్మడం నమ్మకపోవడం.. విపరీతంగా పూజించడం.. దాన్నే చర్చకు పెట్టడం ఇవన్నీ ఇవాళ రాజకీయాల్లో భాగమైపోయాయి. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరయ్యారు. హనుమాన్ దీక్షాపరులతో కలిసి భిక్షలో పాల్గొని వారితో సహపంక్తి భోజనం చేశారు.దాన్ని ఇప్పుడు భారతీయ జనతా పార్టీ ఆయుధంగా వాడుతోంది. సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ చేస్తోంది. ఎవరైనా పిల్లలు జైశ్రీరామ్ అంటే వారికి కూడా సంజాయించాలే.. జైశ్రీరాం అన్న నినాదం కడుపు నింపదు అంటూ గతంలో ఏదో సందర్భంలో కేటీఆర్ చేసిన కామెంట్స్ తోపాటు.. మరికొన్ని అంశాల సమాహారంగా ఓ వీడియోను కమెడియన్స్ మీమ్స్ తో కలిపి తయారుచేసి సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తోంది.క్రియాశీల రాజకీయాల్లో చురుకుగా ఉన్న కేటీఆర్.. గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కు వర్కింగ్



ప్రెసిడెంట్ గా అన్నీ తానై నడిపిస్తున్నారు. ఈక్రమంలో తన వ్యక్తిగత అభిప్రాయాలు, విశ్వాసాల మాటెలా ఉన్నా.. సమాజంలోని వివిధ వర్గాల వారి సెంటిమెంట్స్ను, నమ్మకాలని గౌరవించాల్సిన అవసరముంది. ఈ క్రమంలో ఒక నాయకుడిగా హనుమాన్ దీక్షాపరుల ఆహ్వానం మేరకు కేటీఆర్ సిరిసిల్లలో వారి భిక్షా కార్యక్రమానికి హాజరై సహపంక్తి భోజనం చేశారు. అయితే..ఈ కార్యక్రమం లో కేటీఆర్ పాల్గొనడంపై బీజేపీ సోషల్ మీడియాలో విమర్శలు చేస్తుంది. గతంలో కవిత కూడా కొండగట్టు అంజన్న దగ్గరకు తరచూ వెళ్లినప్పుడు ఇలాంటి ప్రచారాలే జరిగాయి. ఇప్పుడు కేటీఆర్ వంతైంది.మొత్తంగా దేవుడి చుట్టూ రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ ట్రోల్ సంగతి పక్కకు పెడితే. రాజకీయ చర్చకు దారి తీసింది. ఇటీవల ఉత్తర తెలంగాణలో బీజేపీ వేగంగా పుంజుకుంది. గతంలో ఇక్కడ బీఆర్ఎస్కు గట్టి బలం ఉండేది. అయితే.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ పైచేయిగా నిలిచింది. ఈ ప్రాంతంలో హిందుత్వ సెంటిమెంట్ ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాంతం లో అధికంగా భక్తులు హనుమాన్ మాల వేసుకుంటారు భక్తులు. ప్రతి గ్రామంలో హనుమాన్ భక్తులు ఉంటారు. ముఖ్యంగా బీజేపీ నేతలు బండి సంజయ్, అరవింద్. హనుమాన్ భక్తుల అంశం మాట్లాడారు.సహజంగానే బీజేపీ హిందుత్వ ఏజెండా ను నమ్ముతుంది. హనుమాన్ జయంతి సందర్భంగా.. బీజేపీ ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించింది. అయితే.. ప్పుడున్న పరిస్థితిల్లో బీజేపీకి చెక్ పెట్టాలంటే.. మనం కూడా జై హనుమాన్, జై శ్రీరామ్ అనలానే చర్చ బీఆర్ఎస్ శ్రేణుల్లో సాగుతుంది. ఇప్పుడు ఎలాంటి ఎన్నికలు లేకున్నా దేవుడు చుట్టూ రాజకీయాలు నడుస్తున్నాయి. హనుమాన్ భక్తుల చుట్టూ నాయకులు తిరుగుతున్నారు

# ప్రవీణ్ ది యాక్సిడెంటే కుండబద్దలు కొట్టిన ఐజీ

**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మరణంపై మిస్టరీ వీడింది. ప్రమాదం వల్లే చనిపోయాడని తేల్చారు పోలీసులు. హైదరాబాద్ నుంచి రాజమండ్రి వరకు ప్రవీణ్ ప్రయాణించిన మార్గాల్లోని సీసీటీవీ ఫుటేజీని సేకరించారు. ఆయన ఎక్కడెక్కడ ఆగారు..? ఏమేం కొన్నారన్న వివరాలు సేకరించారు. యూపీఐ పేమెంట్స్, వాహనదారులు, పెట్రోల్ బంకు సిబ్బంది, టెక్నికల్ అనాలసిస్ తర్వాత కన్‌క్లూజన్‌కు వచ్చారు.సాక్షుల విచారణ, టెక్నికల్ ఎవిడెన్స్, పోస్టుమార్టం రిపోర్ట్ తర్వాత.. ప్రమాదంలో చనిపోయినట్లు తేల్చామన్నారు ఐజీ. ప్రవీణ్‌ది హత్య అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేశారన్నారు ఐజీ. హత్యకు గురైనట్లు ఆధారాలు లేవన్నారు ప్రవీణ్ కాల్ లిస్ట్ మొత్తం తీశామన్నారు.ప్రవీణ్ దారి మధ్యలో వైన్ షాపు దగ్గర ఆగారు. అక్కడ చేసిన నగదు లావాదేవీల వివరాలు సేకరించామని ఐజీ పేర్కొన్నారు. దారి మధ్యలో మూడు సార్లు ప్రవీణ్ పడిపోయారని తెలిపారు. ప్రవీణ్ డ్రంక్ అండ్ డ్రైవ్ స్టేజ్‌లో వాహనం నడిపారని తేల్చి చెప్పారు. లిక్కర్ షాపులో పేమెంట్స్‌కు సంబంధించి టైం మ్యాచ్ అయిందని ఐ
వెల్లడించారు. ప్రమాదం జరగడానికి ముందు ప్రవీణ్ వాహనం వెనుక కారు దూరంగానే ఉందని.. సీసీ ఫుటేజ్‌పై %జఖీూా% రిపోర్టు తీసుకున్నామని ఐజీ పేర్కొన్నారు. ప్రమాదం జరగడానికి రోడ్డుపైన ఉన్న కంకర రాళ్లు కూడా కారణం అని తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు బండి వేగం 70 కిలోమీటర్ల వేగంతో ఉన్నట్టు ఫోరెనిక్స్ రిపోర్టు ఆధారంగా తేలిందని ఐజీ వెల్లడించారు.ఆల్కాహాల్‌తో డ్రైవింగ్ చేస్తూ.. యాక్సిడెంట్‌లో చనిపోయారని రిపోర్ట్‌లు చెబుతున్నాయని ఐజీ తెలిపారు. రోడ్డు మీద పడినప్పుడూ వేగంగా వెళ్లి ఒక బలమైన ఆబ్జెక్టును ఢీ కొట్టి, ఎగిరిపడి స్పాట్ లోనే చనిపోయారు. బాగా ఎండ, కంటిన్యూ జర్నీ చేయడం కూడా ఒక కారణం కావచ్చని ఐజీ చెప్పారు. మొదట ప్రమాదం జరిగినప్పుడే ఆగిపోకుండా ముందుకెళ్లారని తెలిపారు. ప్రవీణ్ బయలు దేరినప్పటి నుంచి ప్రమాదం జరిగే వరకు

అన్నీ సీసీ ఫుటేజ్‌లు సేకరించామని ఐజీ పేర్కొన్నారు. పాస్టర్ ప్రవీణ్ బైబిల్ కాలేజ్ కోసం రాజమండ్రి వచ్చారు. మర్డర్, అనుమానాస్పద మృతి అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ప్రవీణ్ రాక గురించి ముగ్గురికి మాత్రమే తెలుసని ఐజీ పేర్కొన్నారు. ప్రవీణ్ మృతిపై ఆరోపణలు చేస్తున్న ఎవరూ.. పదిరోజులు టైమ్ ఇచ్చినా తమకు ఆధారాలు ఇవ్వలేదని తెలిపారు.

మూడు నెలలుగా ఎవరెవరితో మాట్లాడారన్నది గుర్తించి వారందరినీ విచారించినట్లు చెప్పారు. హైదరాబాద్ నుంచి రాజమండ్రి వెళ్లే సమయంలో ఆరుగురితో మాత్రమే మాట్లాడారని, వారిని ప్రశ్నించినట్లు తెలిపారు. ఇటు సోషల్ మీడియాలో అనుమానాలు వ్యక్తం చేసిన వారందరికీ ఆధారాలు ఇవ్వాలని సమయం ఇచ్చినా, ఇవ్వలేదన్నారు.

## ఆరు వేల మంది వలసదారులను రికార్డుల్లో చంపేసిన ట్రంప్ ప్రభుత్వం

**వారంతా జీవించి ఉన్నప్పటికీ అధికారులు మాత్రం రికార్డుల్లో మరణించినట్లు అప్‌డేట్**

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలో నివసిస్తున్న ఆరు వేల మంది వలసదారులను ట్రంప్ ప్రభుత్వం రికార్డుల్లో చంపేసింది. వారంతా జీవించి ఉన్నప్పటికీ అధికారులు మాత్రం రికార్డుల్లో మరణించినట్లు అప్‌డేట్ చేశారు. దీనితో వారి సోషల్ సెక్యూరిటీ నంబర్ ఆటోమేటిక్‌గా రద్దు అవుతుంది. అమెరికాలో సోషల్ సెక్యూరిటీ నంబర్ తప్పనిసరి. అమెరికా పౌరులతో పాటు తాత్కాలికంగా ఆశ్రయం కోసం వచ్చినవారికీ ప్రభుత్వం ఈ నంబర్ కేటాయిస్తుంది. ఈ సోషల్ సెక్యూరిటీ నంబర్ లేదంటే వారి జీవించి ఉన్నా కూడా మరణించినట్లుగానే పరిగణిస్తారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రయోజనాలూ పొందే అవకాశం వారికి ఉండదు. అంతే కాదు, ఉద్యోగం కానీ, ఏదైనా చిన్నపాటి పని కానీ చేసుకునే వీలు ఉండదు. వలసదారులు తమంతట తామే అమెరికాను విడిచి వెళ్లిపోయేలా చేసేందుకు అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.పొమ్మనలేక పొగ బెట్టినట్లు అనేది తెలుగు సామెత. కానీ, ట్రంప్ సర్కార్ మాత్రం పొమ్మనే పొగ పెట్టినట్లు ఇలా రికార్డుల్లో వలసదారులను చంపేసింది. బైడెన్ సర్కార్ అమలు చేసిన పలు కార్యక్రమాల ద్వారా సుమారు 90 వేల మంది వలసదారులు అమెరికాలో అడుగు పెట్టారని అధికారులు తెలియజేశారు. వారందరూ తాత్కాలిక ఆశ్రయం కోరి వచ్చినవారేనని అధికారులు తెలిపారు. అయితే, గడువు ముగిసినప్పటికీ వారు స్వదేశానికి తిరిగి వెళ్లలేదని, అమెరికాలోనే ఉంటున్నారని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో వారందరినీ వెతికి పట్టుకుని వెనుకకు పంపడం శ్రమతో కూడుకున్నదని అధికారులు చెప్పారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ రికార్డుల్లో వారు చనిపోయినట్లు నమోదు చేస్తే సోషల్ సెక్యూరిటీ నంబర్ రద్దు అయి వారు తమ అంతట తామే అమెరికాను వీడుతారని అధికారులు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే తాజాగా ఆరు వేల మంది వలసదారులను రికార్డుల్లో మరణించినట్లుగా నమోదు చేశారు.

## గుంటూరుకు జీఎస్టీ కార్యాలయం తరలింపు

**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖలో సెంట్రల్‌జీఎస్టీ కార్యాలయాన్ని గుంటూరుకు తరలించనున్నట్లు కమిషనర్ ఆనంద్‌కుమార్ తెలిపారు.రాజధాని అమరావతికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నామని చెప్పారు. గుంటూరులో బీఎస్ఎన్ఎల్‌కు చెందిన మూడు ఎకరాల భూమి ఉందని, దానిని కొనుగోలు చేసి.. అక్కడ కార్యాలయంతో పాటు సిబ్బందికి క్వార్టర్స్, ఇతర అవసరమైన భవన సముదాయాలు నిర్మిస్తామన్నారు. మరోవైపు ఏపీలో తిరుపతి సర్కిల్ నుంచి ఎక్కువ ఆదాయం వస్తోందని, అక్కడ కియా మోటార్స్ ఉండడమే అందుకు కారణమని ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. విశాఖలో స్టీల్‌ప్లాంట్, హెచ్‌పీసీఎల్ వంటివి ఉన్నప్పటికీ, 2024-25లో వాటి ఉత్పత్తి తగ్గడం వల్ల తిరుపతి సర్కిల్ ఆదాయంలో ముందుందని తెలిపారు.2025-26 ఆర్థిక సంవత్సరంలో పన్ను ఎగవేతదారుల నుంచి 300 కోట్లు రికవరీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆనంద్ తెలిపారు.చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వృద్ధి చెందాలనే ఉద్దేశంతో వాటిపై ఆడిట్లు తగ్గించామని పేర్కొన్నారు.

## కమ్మేసిన పొగ మంచు

### ఇబ్బందులు పడ్డ వాహనచోదకులు..

**హైదరాబాద్ పెన్ పవర్:**మండలంలోని అరకు పాడేరు ప్రధాన రహదారిలో శనివారం తెల్లవారుజామున నుంచి సుమారు 7 గంటల వరకు పొగ మంచు కమ్మేసి ఉండడంతో రాకపోక వాహన చోదకులు రహదారి పూర్తిగా కనిపించకపోవడం వల్ల కాస్త ఇబ్బంది పడినట్లు ఆయా వాహన చోదకులు అన్నారు. వేసవికాలం ప్రారంభంలో కూడా పొగ మంచు కమ్ముకొని ఉండడం ప్రయాణికులకు కాస్త ఆశ్చర్యం కలిగించింది. రాకపోక వాహన చోధకులు ప్రయాణించేటప్పుడు పూర్తిగా రహదారి కనిపించకపోవడంతో కాస్త ఇబ్బంది పడ్డారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే చదలవాడ



హైదరాబాద్ పెన్ పవర్: నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు నియోజకవర్గం వ్యాప్తంగా సీఎం సహాయ నిధి ద్వారా 14 మంది లబ్ధిదారులకు ?9,56,038/- రూపాయల చెక్కులను ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అందించిన చెక్కులను తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ, కూటమి నేతలు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి జన్మోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు



హైదరాబాద్ పెన్ పవర్: శ్రీ ఆంజనేయ స్వామి జన్మోత్సవ సందర్భంగా ఎరిగేరి గ్రామంలో శ్రీ పులి గట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజల నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్టాపన ఆలయ పూజారులు. గ్రామ పెద్దలు చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి,నీలకంఠ రెడ్డి. నిర్వహించారు. అనంతరం దేవాలయంలో అర్చకులు స్వామివారికి పాలాభిషేకం,రుద్రాభిషేకం, ఆకు పూజ, ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు ఫల ప్రసాదములు అందించారు. దేవాలయమునకు భారీగా తరలివచ్చి భక్తులు టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తాచాటిన మద్దికేర కస్తూరిబా విద్యార్థులు

హైదరాబాద్ పెన్ పవర్: మండల కేంద్రమైన మద్దికేర లో గల కస్తూరిబా పాఠశాల యందు శనివారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సత్తా చాటారు.ఈ సందర్భంగా మద్దికేర కస్తూరిబా పాఠశాల ఎస్.ఓ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ఫలితాలలో 35 మంది విద్యార్థులకు గాను 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఎల్.బి పావని అనే విద్యార్థి 470 మార్కులకు గాను 415 మార్కులు సాధించిందని ఆమె తెలియజేశారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర ఫలితాలలో 13 మంది విద్యార్థులకు గాను 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, రెండవ సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలలో జే.ఈశ్వరి 913 మార్కులు సాధించారని ఎస్.ఓ జ్యోతి రెడ్డి తెలియజేశారు.

# ఆసక్తికరంగా మారిన ఐపీఎల్ ఎడిషన్ 18

హైదరాబాద్ పెన్ పవర్: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ చాలా ఆసక్తిగా కొనసాగుతోంది. ఈ టోర్నమెంట్లో ఇప్పటివరకు 25 మ్యాచ్ లు ముగిశాయి. ప్రస్తుతం ప్రతి మ్యాచ్ కూడా ప్లే ఆఫ్స్ ని దృష్టిలో పెట్టుకొని జట్లు ఆడుతున్నాయి. దీంతో ప్లే ఆఫ్స్ బెర్త్ కి చేరడానికి జరిగే ఈ సమరం మరింత ఉత్కంఠగా మారింది. ఇప్పటివరకు ఐపీఎల్ లో కొన్ని జట్లు బాగా ఆడగా.. కొన్ని జట్లు మాత్రం నిరాశపరిచాయి. గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కలకత్తా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్లు ఇప్పటివరకు అద్భుతమైన ప్రదర్శన కనబరిచాయి. ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని ఏకైక జట్టు ఢిల్లీ క్యాపిటల్స్.ఈ కారణంగా ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్లే ఆఫ్స్ కి చేరుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక గుజరాత్ టైటాన్స్ ఇప్పటి వరకు ఆడిన ఐదు మ్యాచ్లలో.. నాలుగు మ్యాచ్లలో విజయం సాధించి, ఒక మ్యాచ్ లో ఓడి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. అయితే ఈ ఐపీఎల్ పాయింట్ల పట్టిక ఈ సీజన్ లో వింతగా కదులుతుంది. ఐపీఎల్ లో ఐదు సార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లతో పాటు గత సీజన్ రన్నరప్ హైదరాబాద్ చివరి మూడు స్థానాలలో నిలిచాయి. మూడు జట్లు ఐదు మ్యాచ్ ల తర్వాత చెరో నాలుగు ఓటములను చవిచూశాయి.ఈ జట్లు చెరో రెండు పాయింట్లు మాత్రమే కలిగి ఉన్నాయి. అలాగే నికర రన్ రేట్ కూడా మైనస్ లో ఉంది. ఐపీఎల్ 2025 లో ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే కనీసం ఏడు మ్యాచ్ లు గెలవాలి. ప్రతి జట్టు 14 మ్యాచ్లు ఆడుతుంది. ఇలా చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పటికే ఆరు మ్యాచ్లు ఆడింది. కానీ ఒక్క మ్యాచ్ లోనే గెలుపొందింది. అంటే ఈ జట్టు ప్లే ఆఫ్స్ రేసులో ఉండాలంటే మిగతా ఎనిమిది మ్యాచ్లలో తప్పనిసరిగా 6 మ్యాచ్లలో గెలుపొందాలి. కానీ ప్రస్తుతం ఆ జట్టు ఫామ్ చూస్తే అది కష్టమే అనిపిస్తుంది. ఈ నేపథ్యంలో సీఎస్కే ప్లే ఆఫ్స్ ఆశలను ఫ్యాన్స్ వదులుకోవాల్సిందేనేమో.ఇక ఈ సీజన్ లో పాయింట్ల పట్టికలో ఆఖరి స్థానంలో ఉన్న సన్రైజర్స్ హైదరాబాద్ పరిస్థితి కూడా దారుణంగా ఉంది. ఈ జట్టు 5 మ్యాచ్లలో ఒక మ్యాచ్ గెలిచి.. నాలుగు మ్యాచ్ లు ఓడింది. -1.629 నెట్ రన్ రేట్ తో చివరి స్థానంలో కొనసాగుతుంది. ఈ జట్టు ఇంకా 9 మ్యాచ్లు ఆడుతుంది. ఈ నేపథ్యంలో వరుస విజయాలు సాధించి ప్లే ఆఫ్స్ రేసులో నిలుస్తుందేమో వేచి చూడాలి. ఈ సీజన్ లో ఇప్పటివరకు జరిగిన 25 మ్యాచ్లను బట్టి ప్లే ఆఫ్స్ వెళ్లేందుకు ఏ జట్టుకు ఎంత అవకాశం ఉందో "క్రిక్ ట్రాకర్" అంచనా వేసింది. దీని ప్రకారం ఢిల్లీ క్యాపిటల్స్ ట75%ఉ, గుజరాత్ టైటాన్స్ ట74%ఉ, కలకత్తా నైట్ రైడర్స్ ట55%ఉ, పంజాబ్ కింగ్స్ ట52%ఉ, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ట50%ఉ, లక్నో సూపర్ జెయింట్స్ ట47%ఉ, రాజస్థాన్ రాయల్స్ ట26%ఉ, ముంబై ఇండియన్స్ ట11%ఉ, చెన్నై సూపర్ కింగ్స్ ట6%ఉ, సన్రైజర్స్ హైదరాబాద్ ట4%ఉ ఉన్నాయి.

# ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం




హైదరాబాద్ పెన్ పవర్: ఆర్టీసీ బస్సుల్లోమహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి దెబ్బతిన్న ఆటోడ్రయివర్ల సంక్షేమాన్ని విస్మరించిందని మల్కాజిగిరి ఎంపీ, బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్ ఆరోపించారు. నెలకు రూ. వెయ్యి చొప్పున ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీకి అతీగతీ లేకుండాపోయిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు అన్నదాతల ఆత్మ హత్యలే చూశామని, తాజాగా ఆటో డ్రయివర్ల ఆత్మహత్యలు మొదలయ్యాయన్నారు. ఇందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే ప్రధాన బాధ్యత అన్నారు. దేశం మొత్తంమీద ప్రయివేట్ రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న భారతీయ ప్రయివేట్ ట్రాన్స్పోర్ట్ మజ్దూర్ మహాసభ (బీపీటీఎంఎం) సేవలను ఆయన కొనియాడారు. శనివారం ఘట్కేసర్ అన్నోజిగూడ లోని రాష్ట్రీయ విద్యాకేంద్రంలో ప్రారంభమైన ఆ యూనియన్ జాతీయ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశం నలుమూలల నుంచి సుమారు 400 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యారు. రెండు రోజులపాటు వారు ఈ సదస్సులోపాల్గొంటారు. ఆటో రిక్షా మొదలుకొని భారీ ట్రక్కుల వరకు నడుపుతున్న డ్రయివర్లకు అనేక సమస్యలు ఉన్నాయని, వారికి సామాజిక భద్రత, ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమాల విషయంలో మోదీ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని వివరించారు. దేశమంతా ఆయుష్మాన్ భారత్ పథకం అమలు చేస్తోందన్నారు. దీన్ దయాల్ అంత్యోదయ పథకంతో పేదరిక నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం పాటు పడుతోందని తెలిపారు. రాష్ట్రంలో డ్రయివర్లతో పాటు అన్ని వర్గాల ప్రజల జీవితాలు బాగుపడాలంటే బీజేపీ ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాక్షేత్రంలో కేసీఆర్ ప్రభుత్వం అభాసుపాలు కావడానికి తొమ్మిదిన్నరేళ్లు పడితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొమ్మిదినెలల్లోనే ఆ పేరు తెచ్చుకుందన్నారు. ఇంత దరిద్రపు ప్రభుత్వాన్ని ఇంతవరకు చూడలేదని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఆరుగ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేయడం లేదని, 400 పైచిలుకు హామీలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని, ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు బకాయిలు చెల్లించలేని స్థితికి చేరుకుందని అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు అమలు కావడం లేదని, పనులు చేసిన సర్పంచులకు కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదని తెలిపారు. రాష్ట్రంలో ఆటో డ్రయివర్ల బాధలు పోవాలంటే , డ్రయివర్ల సమస్యలు తీరాలంటే బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. హెచ్ సీయూ భూముల్లో ఒక్క ఎకరాన్ని కూడా అమ్మకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. రవాణా కార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతున్న బీపీటీఎంఎం, బీఎంఎస్లకు తాము అండగా ఉంటామన్నారు. మోదీ అధికారంలోకి వచ్చాక ప్రపంచంలో అయిదో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందని, మూడో స్థానానికి ఎగబాకేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్న భారతీయులైనా ఇప్పుడు సగర్వంగా భారతీయులం అని చెప్పుకోగలుగుతున్నారని తెలిపారు.

# ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆధ్యాత్మికపరమైన తేదీలతో పాటు ప్రముఖుల, వర్ధంతి జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేందుకు ఒక జాబితా విడుదల చేసిందన్నారు. ఈ జాబితాలో ఎన్టీఆర్ పేరు కూడా చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కు తెలుగు శక్తి విజ్ఞప్తి "సమాజమే దేవాలయం – ప్రజలే నా దేవుళ్ళు" అని నినదించి, అట్టడుగు, బడుగు బలహీన వర్గాల ప్రజలు సంక్షేమానికి అనేక పథకాలు అమలుచేసి, స్వచ్ఛమైన, సమర్థవంతమైన పాలనతో తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచం నలుమూలలా వ్యాప్తి చేసిన మహానుభావుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ డా? నందమూరి తారక రామారావు అని శనివారం ఉదయం.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు ను క్యాంపు కార్యాలయంలో కలిసి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వినతి పత్రం అందజేశారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవం దినోత్సవం పై చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు ను ఈ సందర్భంగా రామ్ కోరారు. శాసనసభ్యులు వేగుల జోగేశ్వరరావు స్పందిస్తూ తప్పకుండా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం బి.వి.రామ్ శాలువాతో సత్కరించారు.

మీడియాతో రామ్ మాట్లాడుతూ తెలుగువారిని మద్రాసీలుగానో, దక్షిణాదివారిగానో వ్యవహరిస్తూ, అప్పటి కేంద్ర పాలకులు ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన సందర్భంలో తెలుగు ప్రజలను చైతన్యపరిచి, తెలుగుదేశం పార్టీ స్థాపించి, కేవలం 9 నెలల వ్యవధిలోనే అఖండ విజయం సాధించి, తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసి, ప్రజారంజకమైన పాలన అందించి, ప్రజలు ముఖ్యమంత్రిగానే కాకుండా, భారతదేశ రాజకీయ యవనికపై ఏక పార్టీ పెత్తనానికి చెల్లుచీటు పాడి ప్రాంతీయ శక్తులతో సంకీర్ణ రాజకీయ వ్యవస్థకు నాంది పలికి "నేషనల్ ఫ్రంట్" స్థాపనతో దేశరాజకీయ దిశానిర్దేశాన్ని మార్చి, చరిత్రలో నిలిచిపోయిన మహానుభావుడు స్వర్గీయ డా? ఎన్టీఆర్ గారేనన్న విషయం సవినయంగా మనవి చేసుకుంటున్నాను. అటువంటి మహా వ్యక్తి జన్మదినమైన మే 28వ తేదీ తెలుగు ప్రజలు అందరూ గుర్తించుకొనే విధముగా "తెలుగుజాతి ఆత్మగౌరవం దినోత్సవం" గా జరుపుకోవటం ద్వారా ఆ మహానుభావునికి నిజమైన నివాళిగా అని తెలియజేసుకుంటున్నాను. ప్రభుత్వ కార్యక్రమంగా ప్రకటించడం వలన ఆరోజు అన్ని ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలలో తెలుగుజాతి గొప్ప వ్యక్తికి మహానివాళిగా భావించవచ్చు అని అన్నారు. అలాగే భావితరాలకు ఎన్టీఆర్ ని ఒక స్ఫూర్తిగా చేయగలరని ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను.

**పోలీసులు పారదర్శకతను చాటుకున్నారు**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సతీమణి భారతి పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐటీడీపి కార్యకర్త చేబ్రోలు కిరణ్ కుమార్ ను పోలీసులు అరెస్ట్ చేయడం ద్వారా పోలీసులు తమ పారదర్శకతను చాటుకున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అభినందించారు. మరి పోలీసులను గుడ్డలు ఊడదీసి కొడతానని, చంద్రబాబును తుపాకీతో కాల్చాలని చెప్పడంతో పాటు అనేక సందర్భాలలో అభ్యంతర వ్యాఖ్యలు చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడు అరెస్టు చేస్తారని రామ్ ప్రశ్నించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలోనే ఆ మాట కొస్తే ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా 12 సంవత్సరాలుగా బెయిలుపై ఉన్న వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని పేర్కొన్నారు. చేబ్రోలు కిరణ్ కుమార్ లాంటి వ్యక్తులు అనుచిత రీతిలో వ్యాఖ్యలు చేయడానికి కారణం పరిశీలిస్తే వైయస్ జగన్ అండ్ కో అని రామ్ ఆరోపించారు. ఐదేళ్లపాటు ప్రజలను పీడించుకుతున్న వైసీపీ పాలనలో అంబటి రాంబాబు, కొడాలి నాని, పేర్ని నాని, ఆర్కే రోజా .. వీరందరినీ మించి శాసన సభ స్పీకర్ గా బాధ్యతాయుత స్థానంలో కొనసాగిన తమ్మినేని సీతారాం తమ స్థాయిని మరిచి చేసిన అనుచిత వ్యాఖ్యలు అన్ని ఇన్ని కావన్నారు. చేబ్రోలు కిరణ్ కుమార్ అరెస్ట్ చేసి.. వాహనంలో పోలీసులు తరలిస్తున్న సమయంలో హడావుడి చేసి ఒక పోలీసు అధికారి చేతిలో చెంపదెబ్బ తిన్న మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నిర్వాకం పై వచ్చిన ఆరోపణలు కోసం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఇవన్నీ ఒక్క ఎత్తు అయితే.. చంద్రబాబు నాయుడు పై అసెంబ్లీలో అత్యంత అవమానకరంగా వ్యవహరించి కన్నీరు పెట్టించిన విషయాన్ని తెలుగు ప్రజలెవరూ మర్చిపోలేరన్నారు. ఇంతటి అరాచకానికి కారకులైన ప్రతి ఒక్కరిని అరెస్ట్ చేసి జైలుకు పంపాల్సిన అవసరం ఉందన్నారు. కిరణ్ కుమార్ పట్ల వ్యవహరించిన విధంగానే పోలీసులు.. అనుచిత వ్యాఖ్యలు చేసిన వైయస్ జగన్ తో పాటు అంబటి రాంబాబు, పేర్ని నాని, కొడాలి నాని, ఆర్కే రోజా, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ ను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు



**హైదరాబాద్ పెన్ పవర్:**

పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని వెంకయ్య నాయుడు తెలిపారు. తిరుపతిలో నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. కొన్ని పార్టీలు జమిలి ఎన్నికలను వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమి లేదని అన్నారు. జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని తెలియజేశారు. జమిలి ఎన్నికల ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందని, అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేక పోతున్నాయని చెప్పారు. అధికారం పోతే కొన్ని పార్టీలు సంయమనం కోల్పోతున్నాయన్నారు.

## కనిపించకుండా పోయిన కుమారుడు

## 11 ఏళ్ల తరువాత తల్లిదండ్రుల దగ్గరకు

**మెదక్: పెన్ పవర్:**పదకొండళ్ల క్రితం కనిపోయించకుండా పోయిన కుమారుడిని మెదక్ జిల్లా పోలీసులు తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. 2014లో 19 ఏళ్ళు ఉన్నప్పుడు ఇంజనీరింగ్ చదివేటప్పుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు తేజసాయి(ప్రస్తుత వయసు 30). 11 ఏళ్లుగా కుమారుడి కోసం తల్లిదండ్రులు (శ్రీనివాసరావు, శారద వెతుకుతున్నారు. ఈ నెల ఏప్రిల్ 3న మెదక్ ఎస్పీని కలిసి విషయం తేజసాయి తల్లిదండ్రులు తెలియజేసారు. సాంకేతిక ఆధారాలతో సాయితేజ బెంగళూరులో ఉన్నట్లు గుర్తించారు. బెంగళూరు వెళ్లి సాయితేజని తీసుకువచ్చి క్షేమంగా తల్లిదండ్రులకు పోలీసులు అప్పచెప్పారు. తేజసాయి బెంగళూరులో పెళ్లి చేసుకుని అక్కడే హోటల్ నడుపుకుంటూ స్థిరపడ్డాడు. సొంతంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తల్లితండ్రులను వీడి బెంగళూరు వెళ్లినట్టు తేజసాయి వివరించాడు. తేజసాయి కుటుంబ సభ్యులు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# వక్ఫ్ (సవరణ) చట్టం పశ్చిమ బెంగాల్‌లో అమలు కాదు

**విస్పష్టంగా ప్రకటించిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ**



**హైదరాబాద్ పెన్ పవర్:** వక్ఫ్ (సవరణ) చట్టం పశ్చిమ బెంగాల్‌లో అమలు కాదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం విస్పష్టంగా ప్రకటించారు. రాష్ట్రంలో హింసాత్మక నిరసనల నడుమ మమత ఆ స్పష్టీకరణ ఇచ్చారు. ఆ చట్టాన్ని కేంద్రం చేసిందని, సమాధానాలను కేంద్రం నుంచే కోరాలని మమత అన్నారు. 'అన్ని మతాల ప్రజలకు నా మనవి, దయచేసి ప్రశాంతంగా ఉండండి, సంయమనంతో వ్యవహరించండి. మతం పేరిట ఎటువంటి మత వ్యతిరేక చర్యలకూ దిగకండి. ప్రతి మానవ ప్రాణం విలువైనదిబీ రాజకీయాల కోసం అల్లర్లను ప్రేరేపించకండి. అల్లర్లను ప్రేరేపించేవారు సమాజానికి హాని చేస్తున్నారు' అని మమత 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. కొత్త చట్టంపై శుక్రవారం నిరసనలు వెల్లువెత్తినప్పుడు మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో దౌర్జన్య సంఘటనలు ప్రజ్వరిల్లగా పోలీసు వ్యాన్లతో సహా అనేక వాహనాలకు నిప్పు పెట్టారు, భద్రతా దళాలపై రాళ్లు రువ్వారు, రోడ్లపై అవరోధాలు ఏర్పాటు చేశారు. 'అనేక మందిని ఆగ్రహానికి గురి చేసిన ఆ చట్టాన్ని మేము చేయలేదని గుర్తు ఉంచుకోండి. ఆ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం చేసింది. కనుక మీకు కావలసిన సమాధానానికి కేంద్ర ప్రభుత్వాన్నే అడగండి' అని సిఎం అన్నారు. 'ఈ విషయమై మా వైఖరిని మేము స్పష్టం చేశారు. మేము ఆ చట్టాన్ని సమర్థించడం లేదు. మన రాష్ట్రంలో ఆ చట్టం అమలు జరగదు. మరి అల్లర్లు దేని గురించి' అని ఆమె అన్నారు. అల్లర్లను ప్రేరేపించేవారిపై చట్టపరమైన చర్య తీసుకోనున్నట్లు మమత స్పష్టం చేశారు. 'మేము ఎటువంటి హింసాత్మక చర్యనూ క్షమించడం లేదు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం మతాన్ని దుర్వినియోగం చేయజూస్తున్నారు. వారి మాటలకు లొంగకండి' అని ఆమె అన్నారు. 'మతం అంటే మానవత్వం, సుహృద్భావం, నాగరికత, సామరస్యం అని నా భావన. శాంతి, సామరస్యాలను పరిరక్షించాలని ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నాను' అని మమత తెలిపారు.

## వనజీవి ని ఆదర్శంగా తీసుకోవాలి

**ఖమ్మం: పెన్ పవర్:**మొక్కలు పెంచడమే తన జీవిత లక్ష్యంగా కోటి మొక్కలు నాటిన మన పద్మశ్రీ వనజీవి రామయ్య అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన రామయ్య మృతదేహానికి నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ రామయ్య మరణం దేశానికి, జిల్లాకు కూడా తీరని లోటు. తన ముందు చూపుతో దేశం గుర్తించదగిన నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు కనుకనే భారత ప్రభుత్వం ఆయనను అత్యున్నత పద్మ శ్రీ అవార్డు ఇచ్చి గౌరవించింది.వనజీవి రామయ్య బహు నిరుపేద అయ్యుండి కోటి మొక్కలు పైగా నాటిన మహనీయుడు.. ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ఈరోజు తెలంగాణలో ప్రతి ఒక్కరూ ఓ మొక్క నాటాలని అదే ఆయనకు మనం ఇస్తున్న నివాళి .

పద్మశ్రీ అవార్డు గ్రహీత కు ఏ విధంగా అయితే దహన సంస్కారాలు నిర్వహిస్తారో వనజీవి రామయ్య కు కూడా అలానే జరుగుతాయని మంత్రి తుమ్మల. పేర్కొన్నారు.

## ప్రజల తో అనుసంధానం ఉండాలి: కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజలతో ఎలా అనుసంధానం కావాలో నేర్చుకోవాలని, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని బిజెపి ఎంఎల్ఎలు, ఎంపిలను పార్టీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా శనివారం కోరారు. పూరిలో పార్టీ ఎంఎల్ఎలు, ఎంపిల కోసం మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతరం నడ్డా ఈ విషయం విజ్ఞప్తి చేశారు. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, కేంద్ర మంత్రులు జ్యుయల్ ఓరమ్, ధర్మేంద్ర ప్రధాన్, అశ్వనీ వైష్ణవ్, ఒడిశా బిజెపి అధ్యక్షుడు మన్మోహన్ సమల్, చాలా మంది పార్టీ ఎంఎల్ఎలు, ఎంపిలు కార్యక్రమానికి హాజరయ్యారు. పార్టీ శాసనకర్తలను ఉద్దేశించి చేసిన 90 నిమిషాల ప్రసంగంలో నడ్డా బిజెపికి, ప్రజలకు సేవ చేయడంలో వారి బాధ్యతలు, కర్తవ్యాల గురించి వివరించారు. 'పార్టీ అధ్యక్షుడు 14 అంశాలపై దృష్టి కేంద్రీకరించారు.గ్రామాలను సందర్శించడం ద్వారా పెద్దలు, దళితులు, మహిళలు వంటి వివిధ వర్గాల ప్రజలతో సంబంధం పెట్టుకోవాలని, వారి జీవితాల్లో భాగం కావాలని సభికులను ఆయన కోరారు' అని భువనేశ్వర్ ఎంపి అపరాజిత సారంగి విలేకరులతో చెప్పారు. శిక్షణ కార్యక్రమం కేవలం ఎంఎల్ఎలు, ఎంపిలకు అయినందున ప్రారంభ కార్యక్రమం ఫోటోలు తీసుకోవడానికి, వీడియోలు చిత్రించడానికి మినహా సమావేశం లోపలికి మీడియాను అనుమతించలేదు. 28 రాష్ట్రాలు, ఏడు కేంద్రపాలిత ప్రాంతాల బిజెపి ఎంఎల్ఎలు, ఎంపిలు కార్యక్రమానికి హాజరయ్యారు. బిజెపి ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ అని నడ్డా పేర్కొంటూ, 19 చోట్ల ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పాటైందని తెలియజేశారు. బిజెపి ఒక్కటే 13 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని పార్టీ అధ్యక్షుడు సభికులతో చెప్పారు.జన బాహుళ్యం నమ్మకం పొందడానికి ప్రజలతో ఆయా ఎంఎల్ఎలు, ఎంపిలు మమేకం కావాలని ఆయన పిలుపు ఇచ్చారు. కేవలం మూడున్నర మాసాల వ్యవధిలో 13.5 కోట్ల మంది ప్రజలు ఇచ్ఛికంగా బిజెపి సభ్యులు అయ్యారని నడ్డా వెల్లడించారు. 'బిజెపి కేడర్ ఆధారిత పార్టీ. సొంత సూత్రాలు, సిద్ధాంతం ఉన్న పార్టీ. దీనిని శాసనకర్తలు అమలు చేయాలి' అని ఆయన అన్నారు. నాయకులు అందరూ తమ అహం ఉంటే దానిని వీడి, సమష్టిగా పార్టీ కోసం పని చేయడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. 'చేయదగిన, చేయకూడని పనుల' గురించి కూడా శాసనకర్తలకు నడ్డా తన ప్రసంగంలో వివరించారు. శుక్రవారం మొదలైన ఈ కార్యక్రమం ఆదివారం ముగుస్తుంది. శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నవారికి సంస్థాగత నిర్వహణ, పాలన, సైద్ధాంతిక స్పష్టత వంటి అంశాలపై నైపుణ్యాలు అలవరుస్తున్నారు.

# రాష్ట్రంలో మఖానా పంటకు ప్రోత్సాహం

**హైదరాబాద్ పెన్ పవర్:**పంటల మార్పిడి వల్ల రైతులకు అధిక లాభాలు పొందవచ్చు అనే ఆలోచన తో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మఖానా పంటను ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. నల్గొండ జిల్లా త్రిపురారం మండలం ఆచార్య జయ శంకర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం కంపసాగర్ లో మఖానా పంట కోసం విత్తన ప్రదర్శన ను ఆమె ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ పరిశోధన స్థానం వారు అభివృద్ధి చేస్తున్న వరి వంగడాల వివరాలను శాస్త్రవేత్తను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మఖాన తెలంగాణ లో ప్రారంభించడం కోసం నలుగురు శాస్త్రవేత్తల బృందంతో గత నెలలో బీహార్ రాష్ట్ర%శ్% దర్భంగా మఖాన కేంద్రాన్ని సందర్శించి పంటను పరిశీలించి రావాల్సిందే శాస్త్రవేత్తల పంపినట్లు వారు తిరిగి వచ్చింది వేదిక ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో కూడా మఖాన పంటను సాగు చేయవచ్చని దానికోసం ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం కావాలన్నా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాలుగు చోట్ల నకిరేకల్, కట్టంగూరు, కొండ మల్లేపల్లి, కంప సాగర్ లో తొలిసారిగా పంటలు వేయడానికి విత్తనాన్ని కూడా తెప్పించినట్లు తెలిపారు. ఈ మఖాన పంట ఎనిమిది నెలలు పంట దిగుబడి చేతికి వస్తుందని ఈ మఖాన పంటకు రైతులు వ్యవసాయంలో భాగం చేసుకుని పండించుకుంటే మంచి లాభాలు గడించవచ్చని తెలిపారు. మఖాన పంటను ఎక్కడైనా పండించవచ్చని ఒక బీహార్ రాష్ట్రంలో మాత్రమే పండిస్తారు అక్కడ అనుకూల పరిస్థితులు ఉన్నాయని చెప్పడం అవాస్తమని తెలంగాణలో కూడా పండించే పరిస్థితులు ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ ఉద్యానవన శాఖ, కంప సాగర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# పల్లెనిద్రకు ప్రజల స్పందన భేష్

**హైదరాబాద్ పెన్ పవర్:**మండలంలోని బందరువానిపేటను అన్ని విధాలుగా బాగు చేసి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ హామీనిచ్చారు. మండలంలోని బందరువానిపేటలో శుక్రవారం పల్లెనిద్ర చేసిన ఎమ్మెల్యే గొండు శంకర్ శనివారం ఉదయం సముద్ర తీర ప్రాంతంలో పర్యటించారు. అనంతరం గ్రామంలో గ్రామ ప్రజలతో రచ్చబండ వద్ద మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, స్థానిక అధికారుల నుంచి వివరాలు తెలుసుకుని అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించామని తెలిపారు. గ్రామంలో శ్మశానవాటిక, లైటింగ్ హౌస్, సముద్రతీర ప్రాంతం, కాంపౌండ్‌వాల్, శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకు పరిశీలించానని చెప్పారు. గ్రామంలో సమస్యలను తెలుసుకునేందుకు పల్లెనిద్ర చేసినట్లు వివరించారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న ఎన్‌టీ రామారావు ఈ ప్రాంతంలో రెండు మార్లు పర్యటించి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. ఆనాటి తరువాత ఇక్కడ సౌకర్యాలు ఏవీ ఇక్కడ కల్పించలేదని, ఎన్‌టీఆర్ స్ఫూర్తితో సముద్రంలోకి వెళ్లి చేపలను ఒడ్డుకు మోసుకొని వచ్చేందుకు, మార్కెట్‌కు తరలించేందుకు మీరు ఎంత ఇబ్బంది పడుతున్నారో ప్రత్యక్షంగా చూశానన్నారు. సముద్రంలో కొంత దూరం వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపడతామని వివరించారు. రోడ్డు కొట్టుకుపోకుండా రాళ్లతో నిర్మాణాలు చేపడతామని చెప్పారు. దీంతో చేపలను ఎక్కువ దూరం మోసే పరిస్థితిని బయట పడవచ్చునని అన్నారు. గ్రామంలో ఎక్కువ మంది మంచినీటి కుళాయిలకు మోటార్లు బిగించిన పరిస్థితిని పరిశీలించానని స్పష్టం చేశారు. రెండు రోజుల్లో సర్వే చేసి వారికి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, వెంటనే మోటార్లు తొలగించకుంటే కఠినచర్యలు తీసుకుంటామని వివరించారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్‌ను అందజేస్తామన్నారు. గ్రామంలో చాలచాలని ఇళ్లల్లో ప్రజలు అనేక దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని త్వరలో గ్రామంలో అన్ని సదుపాయాలతో కూడిన కాలనీని నిర్మించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కాలనీలను ప్రభుత్వం నిర్మించి ఇస్తుందా... లేది బిల్లులు చెల్లిస్తే లబ్ధిదారులే నిర్మించుకుంటారా అన్నది త్వరలో ముఖ్యమంత్రితో చర్చిస్తానని హామీనిచ్చారు. గ్రామంలో తన దృష్టిని వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించే బాధ్యతను నాది అంటూ ప్రజలకు హామీనిచ్చారు. తొలి రోజు పల్లె నిద్ర కార్యక్రమానికి సహకరించిన స్థానిక అధికారులకు, సచివాలయ సిబ్బందికి, ప్రజలు ఎమ్మెల్యే గొండు శంకర్ పేరుపేరును కృతజ్ఞతలు తెలిపారు.

## త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి త్వరలో సమావేశం కానున్నారని తెలుస్తోంది. విభజన సమస్యల పరిష్కారం కోసం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమై చర్చలు జరపనున్నట్లు సమాచారం. ఇందుకోసం ఏపీ సీఎం చంద్రబాబు చొరవ చూపినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఏపీలో చంద్రబాబు, తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టాక 2024 జులైలో తొలిసారి ఇరువురూ భేటీ అయ్యారు. అప్పట్లో ప్రజాభవన్ లో జరిగిన ఈ సమావేశంలో విభజన సమస్యలపై చర్చలు జరిపారు. విడిపోయి పదేళ్లయినా చట్ట ప్రకారం జరగాల్సిన పంపకాలు పూర్తి కాకపోవడంపై ఇరువురు ముఖ్యమంత్రులు దృష్టి సారించినట్లు అధికారులు వెల్లడించారు. అయినప్పటికీ ఇంకా పరిష్కృతం కాని సమస్యలపై తాజాగా మరోమారు భేటీ కావాలని ఏపీ సీఎం చంద్రబాబు భావిస్తున్నట్లు తెలిపారు. అయితే, ముఖ్యమంత్రుల భేటీకి సంబంధించి ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

## దేశవ్యాప్తంగా ఉగ్రవాదులు దాడులు చేసే అవకాశం ఉంది



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవ్యాప్తంగా ఉగ్రవాదులు దాడులు చేసే అవకాశం ఉందని నిఘా సంస్థలు అన్ని రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేశాయి. 26/11 ఉగ్రదాడుల కీలక సూత్రధారి తహవూర్ రాణా భారత్‌కు తీసుకువచ్చి విచారిస్తున్న నేపథ్యంలో ఈ హెచ్చరికలు రావడం ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ముఖ్యంగా సముద్రతీరం ఉన్న నగరాలు మరింత జాగ్రత్తగా ఉండాలని.. నిఘా సంస్థలు పేర్కొన్నాయి. సముద్ర మార్గంలోనే ఉగ్రవాదులు దేశంలోకి ప్రవేశించి 26/11 ఉగ్రదాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఉగ్రవాదులు డ్రోన్లు, ఐఈడిలతో దాడులు చేసే అవకాశం ఉందని, ప్రత్యేకించి సముద్ర తీరం కలిగిన నగరాలు ఎక్కువ నిఘా పెంచాలని సూచించింది.